25.08.2020

అమరావతి

# దళితులపై దాడులను, అనైతిక చర్యలను ఉపేక్షించేది లేదు

- బాధ్యులు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవు
- పోలీసు అధికారులపైనా కేసులు నమోదు చేసి జైలుకు పంపాం
- ఈ సందేశం కింది స్థాయి పోలీసు వరకూ వెళ్లాలి
- గతంలో దళితులపై జరగరానివి జరిగితే ఎక్కడా కూడా ఇలాంటి చర్యలు తీసుకోలేదు
- గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా అదే
- ఈ వ్యవస్థలో మార్పు రావాలి. ఆ దిశలోనే పలు చర్యలు
- గుండు కొట్టించడం లాంటి ఘటనలు తప్పు
- అలాంటి చర్యలకు ఎవ్వరూ పాల్పడకూడదు
- మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నాము
- ప్రజలకూ హక్కులున్నాయి, అలా చేయడం తప్పు
- అలా చేయకూడదు అన్నది అందరికీ అర్థమయ్యేలా చెప్పాలి
- మన పోలీసు ఉద్యోగుల మీద చర్యలు తీసుకోవడం బాధాకరమే
- కాని తప్పు చేసినప్పుడు కఠినంగా వ్యవహరించక తప్పదు

  – జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం

అమరావతి : స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జేసీలతో సీఎం శ్రీ వైయస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్:

డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతమ్ సవాంగ్‌తో పాటు, వివిధ శాఖల ఉన్నతాధికారుల హాజరు.

**కాన్ఫరెన్స్ లో సీఎం శ్రీ వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే...:**

తప్పు ఎవరు చేసినా తప్పే:

– దళితుల మీద దాడులు సహా.. ఇతరత్రా ఘటనలు జరిగినప్పుడు గతంలో పట్టించుకునే వారు కాదు:

కానీ గత ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికి తేడా ఉంది:

అలాంటి ఘటనల విషయంలో ప్రభుత్వం ఊరికే చూస్తూ కూర్చోబోదు.

తప్పుడు ఎవరు చేసినా తప్పే:

మన ప్రభుత్వం ఆలోచనలో ఉన్న స్పష్టత ఇది:

గతంలో ఏనాడూ ఇలా జరగలేదు:

– ఏదైనా తప్పు చేస్తే.. ఎస్సైని కూడా జైల్లో పెట్టిన ఘటన గతంలో జరగలేదు:

– ఎస్సై తప్పు చేసినా, సీఐ తప్పు చేసినా కూడా ప్రభుత్వం పారదర్శకంగా విచారణ జరిపి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకున్నాం:

– దాదాపు 4–5 చోట్ల ఇలా చర్యలు తీసుకున్నాం:

అందుకే ఈ చర్యలు:

– వ్యవస్థలో మార్పులు రావాలనే ఈ చర్యలు :

– అలాంటి వాటిని ఊరికే వదిలిపెట్టలేం కదా?

– అలాంటి ఘటనలు జరిగినప్పుడు మన బంధువులే బాధితులైతే.. ఉపేక్షిస్తామా?

– ఇలాంటి ప్రశ్నలు మనకు మనం వేసుకుని నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటున్నాం:

– ఎంతటి వారిపై అయినా చర్యలు తీసుకుంటున్నాం:

– ఎస్ఐ తప్పు చేసినా, సీఐ తప్పు చేసినా కేసులు పెట్టి చర్యలు తీసుకుంటున్నాం.

– ఈ సందేశం ఎస్ఐ, సీఐ, కానిస్టేబుల్ స్థాయి వరకు వెళ్లాలి. దీనిపై ఎస్పీలు చొరవ చూపాలి.

–పోలీస్ శాఖలో కింది స్థాయి వరకు ఓరియెంటేషన్ రావాలి.

– ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు ఆ ఓరియెంటేషన్ నిర్వహించాలి

– మానవత్వం గురించి చెప్పాల్సిన అవసరం వచ్చింది.

– ఎందుకంటే అలాంటి విషయాల్లో ప్రభుత్వం ఊర్కే చూస్తూ కూర్చోబోదు.

– ప్రజలకున్న హక్కులేంటి? ఎంత వరకూ మనం వెళ్లాలి? అలాంటి చర్యలను ఎలా అరికట్టాలి? ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపైన అవగాహన కలిగించాలి:

– వాటన్నింటిపై ఓరియెంటేషన్ కలిగించాలి. ఆ ఓరియెంటేషన్ బాధ్యతను ఎస్పీలు తీసుకోవాలి.

అలాంటివి చాలా తప్పు:

– ఏదో జరిగిందని తీసుకు రావడం, గుండు కొట్టించడం లాంటి ఘటనలు తప్పు :

– అలాంటి చర్యలకు ఎవ్వరూ పాల్పడకూడదు :

– చాలా చాలా తప్పు: మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నాము

– అలా చేయడం తప్పు. అలా చేయకూడదు అన్నది అర్థమయ్యేలా చెప్పాలి.

కొంచెం కష్టమైనా!:

– అలాంటి ఘటనలు ఇంకా జరుగుతున్నాయి కాబట్టే, కొంచెం కష్టమైనా కూడా నేను, హోం మంత్రి, డీజీపీ, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ కఠినంగా వ్యవహరించాల్సి వస్తోంది:

– ఎందుకంటే ఈ వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది కాబట్టి కఠినంగా వ్యవహరిస్తున్నాం:

– అందుకే జిల్లా స్థాయిలో ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు ఈ సందేశాన్ని శాఖలో దిగువ స్థాయికి తీసుకెళ్లాలి:

– వారికి తగిన అవగాహన కలిగించాలి. వారు మానవత్వంతో వ్యవహరించేలా చూడాలి.
– అలాంటి ఘటనలు జరగకుండా, ఈ సందేశం కింది స్థాయి వరకు వెళ్లేలా ఎస్పీలు శ్రద్ధ చూపాలని కోరుతున్నాను.

ఆ బాధ్యత మనది:
– మన రాష్ట్ర హోం మంత్రి దళితురాలు :
– మన డీజీపీ ఒక ఎస్టీ :
– మరి మనం ఎందుకు ఇలాంటి పనులు చేయాలి?:
– మనం సమాజంలో దిగువున ఉన్న వారికి రక్షణగా నిలబడాల్సిన బాధ్యత మనది:
– అలా కల్పించలేనప్పుడు మనం చేస్తున్న పనికి అర్థం ఏముంటుంది.
– దీనిపై మనకు మనం ప్రశ్నించుకోవాలి

– మన వాళ్ల మీద మనం చర్యలు తీసుకోవాల్సి ఉంటే... అందరి కంటే బాధపడేది మనమే:
– తగిన చర్యలు తీసుకుంటున్నప్పుడు నాతో సహా, అందరూ బాధ పడతారు. చివరకు ఎస్పీలు కూడా బాధ పడతారు.
– అలాంటి చర్యలు తీసుకునే అవకాశాన్ని కల్పించకూడదు :
– పరివర్తన తీసుకు రావాల్సిన అవసరం ఉంది:

ఇంకా..
– అక్రమంగా మద్యం తయారీ, రవాణా, ఇసుక అక్రమాలను అరికట్టడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం:
– ఎక్కడా కూడా తప్పులు జరగకూడదు :
– ఎక్కడా కూడా రాజకీయ జోక్యం లేదు :
– మంత్రులు,  ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఎవ్వరూకూడా అతీతులు కారు:

– ఇది మనసులో పెట్టుకోండి:

– అవినీతికి ఎక్కడా కూడా ఆస్కారం ఉండకూడదు :

– ఈ రెండు అంశాలనూ దృష్టిలో పెట్టుకోండి:

– ఇప్పటివరకూ అధికారులు చాలా చక్కగా పని చేస్తున్నారు:

– కొన్నిసార్లు చర్యలు తీసుకున్నప్పుడు బాగా బాధ వేస్తుంది:

– కాని తప్పులు జరిగినప్పుడు కఠినంగానే వ్యవహరిస్తాం:

– మళ్లీ ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు: